# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

ఆదివారం 2 నవంబర్ 2025 పేజీలు 8




# అక్రమ నిర్మాణాలపై..!

# రెవెన్యూ "పంజా"..!



సర్వే నెం.120/28 ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలు కూల్చివేత..

## ప్రభుత్వ భూమిలో ప్లాట్‌లు కొనుగోలు చేయొద్దు: దుండిగల్ ఎమ్మార్వో హెచ్చరిక..

తహశీల్దార్ కార్యాలయం ముందు బైటాయించిన బాధితులు..



- దుండిగల్ మండలం డి.పోచంపల్లి సర్వే నెం. 120/28 ప్రభుత్వ భూమిలో కూల్చివేతలు..
- 28 అక్రమ నిర్మాణాలు కూల్చివేసినట్టు తహశీల్దార్ రాజేశ్వర్ రెడ్డి వెల్లడి..
- తహశీల్దార్ కార్యాలయం ముందు బైటాయించిన బాధితులు..
- పక్కనే సర్వే నెం.120/1 పేరుతో, 120/28లో అక్రమ నిర్మాణాలపై ప్రశ్నిస్తున్న బాధితులు..
- హైకోర్టు ఆర్డర్ ఉందని, కౌంటర్ దాఖలు చేసి, త్వరలో చర్యలు చేపడతామన్న ఎమ్మార్వో..
- ప్రభుత్వ భూముల పరిరక్షణకై ప్రత్యేకంగా గ్రామపాలనా అధికారుల నియామకం..
- ఏరోజుకు ఆరోజు జిపివోలు తహశీల్దార్‌కి నివేదిక సమర్పించాల్సిందేనట..

ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది.. నూతన తహశీల్దార్‌ల బాధ్యతల తోపాటు భూ కబ్జాలపై నిఘా పెంచింది.. "మొన్న బాచుపల్లి-నిన్న దుండిగల్" కొత్త తహశీల్దార్‌లు బాధ్యతలు స్వీకరించిన వెంటనే, ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలపై కూల్చివేతల పరంపర కొనసాగిస్తున్నారు.. ప్రభుత్వ భూమిలో ప్లాట్‌లు విక్రయించిన వారిపైన నిఘా పెట్టారు.. మరోవైపు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో, "విఆర్వో- విఆర్ఏ" లను భారంగా భావించి ఇతర శాఖలకు బదిలీ చేసిన ప్రభుత్వం.. వారి కొరతతో ప్రభుత్వ భూములు కోల్పోయామని గమనించి, తిరిగి రెవెన్యూ విభాగంలో మళ్ళీ "గ్రామపాలనా అధికారులు"(జిపివో)గా విధుల్లోకి తీసుకోవడం, పలువురు శుభ పరిణామంగా భావిస్తున్నారు.. దాదాపు గ్రామనికో "జిపివో" ను నియమించి భూ పరిరక్షణకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది..

దుండిగల్, పెన్ పవర్, నవంబర్ 1:

-2లో

# రూ.100 కోట్లు విలువైన పార్కుస్థలాల కబ్జాపై..! మున్సిపల్ నిర్లక్ష్యం..!

## కబ్జాదారులపై క్రిమినల్ కేసుల నమోదు చేయాలని ఆకుల సతీష్ డిమాండ్..

- శనివారం మరోసారి దుండిగల్ మున్సిపల్ అధికారులకు సతీష్ ఫిర్యాదు..
- పార్కు స్థలాల ఆక్రమణ..! అక్రమంగా తప్పుడు రిజిస్ట్రేషన్‌లు..
- 2024 ఏప్రిల్ నెలలో డిజిటల్ సర్వేతో గుర్తించిన మున్సిపల్ అధికారులు..
- నేటికీ కేసుల నమోదుకు ప్రయత్నం చేయక పోవడంపై మరోసారి ఫిర్యాదు..
- వెంచర్ నిర్వహకుడు కె.వి.రామరాజు పేరుతో సంతకాలు పోర్జరీ..



-3 లో




సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి జరిగిన దాడికి నిరసనగా చలో హైదరాబాద్ కార్యక్రమానికి బయలుదేరి వెళ్లిన ఎమ్మార్పీఎస్ నాయకులు.. బాచుపల్లి మండల్ ఎమ్మార్పిఎస్ నాయకులు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు రాసమల్ల యాదగిరి మాదిగ ఆధ్వర్యంలో దళితుల ఆత్మగౌరవ ర్యాలీకి బయలుదేరినట్టు ఓ ప్రకటనలో రాసమల్ల యాదగిరి తెలిపారు.. ఈ కార్యక్రమంలో బాచుపల్లి రాజీవ్ గాంధీ నగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఏసుబాబు విష్ణు నగేష్ పెద్ద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు..

పెన్ పవర్ న్యూస్, కుత్బుల్లాపూర్, నవంబర్ 1:





# అక్రమ నిర్మాణాలపై..!

# రెవెన్యూ "పంజా"..!

## ఆ నిర్మాణాలపై చర్యలు ఎందుకు చేపట్టలేదు..?ఆకుల సతీష్..

దొమ్మర పోచంపల్లి సర్వే నెం.120/28 ప్రభుత్వ భూమిలో పేదల ఇండ్లను కూల్చివేసిన రెవెన్యూ అధికారులు.. పొలిటికల్ సఫరర్‌కి కేటాయించినసర్వే నెం.120/1 పేరుతో– సర్వే నెం.120/28 లో (శనివారం కూల్చేసిన వాటి పక్కనే) గేటెడ్ కమ్యూనిటీ వలె అక్రమంగా నిర్మిస్తుంటే, ఎందుకు కూల్చివేయలేదని ఆకుల సతీష్ ప్రశ్నించారు.. ఇదే విషయాన్ని బాధితుల తోపాటు, పలువురు స్థానికులు కూడా, అధికారులను ప్రశ్నించినట్టు సమాచారం.. స్వాతంత్ర్య సమరయోధుడికి కేటాయించిన స్థలం 5-00 ఎకరాలు సర్వే నెం 120/1 లో.. కానీ సంబంధిత భూమి పేరుతో, అసలు సంబంధమే లేనిచోట, సర్వే నెం.120/28లో దర్జాగా 5 ఎకరాలు కబ్జాచేసి గదులు నిర్మిస్తుంటే..! రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు..



**సర్వే నెం.120/28 ప్రభుత్వ భూమిలో..పొలిటికల్ సఫరర్ పేరుతో కబ్జా..**

## కార్యాలయం ముందు బైటాయించిన బాధితులు..

దుండిగల్ గండిమైసమ్మ మండలం దొమ్మర పోచంపల్లి సర్వే నెం.120 లో దాదాపు 40 ఉప విభాగాలు (సబ్ డివిజన్స్) ఉన్నాయి.. శనివారం సర్వే నెం.120/28 లో రెవెన్యూ అధికారులు కూల్చివేతలు చేపట్టారు.. దీంతో బాధితులు దుండిగల్ తహశీల్దార్ కార్యాలయం ముందు బైటాయించి నిరసన తెలియజేశారు.. తాము 2017 నుండి నివాసం ఉంటున్నామని, ఇంటి నెంబర్‌లు, విద్యుత్ మీటర్లు ఉన్నప్పటికీ పరిశీలించకుండానే కూల్చేసినట్టు బాధితులు ఆరోపించారు.. ప్లాట్‌లను తాము డబ్బులు చెల్లించి కొనుగోలు చేశామని, అయినప్పటికీ రెవెన్యూ అధికారులు కూల్చేశారని, ఆవేదన వ్యక్తం చేశారు.. ఇప్పటికైనా తమ డాక్యుమెంట్లు పరిశీలించి, తమకు న్యాయం చేయాలని బాధితులు తహశీల్దార్‌ను వేడుకున్నారు..

- మొదటి పేజి తరువాయి

మేడ్చల్ జిల్లా దుండిగల్ గండిమైసమ్మ మండలంలో శనివారం ప్రభుత్వ భూముల్లో నిర్మించిన అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు కొరడా ఝుళిపించారు.. తహశీల్దార్ రాజేశ్వర్ రెడ్డి ఆదేశాలతో, ఆర్ఐలు, జిపివోల ఆధ్వర్యంలో జేసిబి సహాయంతో భారీగా కూల్చివేతలు చేపట్టారు.. దొమ్మర పోచంపల్లి గ్రామ సర్వే నెంబర్ 120/28 ప్రభుత్వ భూమిలో కూల్చివేతలు నిర్వహించారు.. కూడా నమోదు అయ్యాయి.. ఈసారి పోలీస్ భద్రతతో కూల్చివేతలకు వెళ్ళిన అధికారులు సుమారు 28 నిర్మాణాలు కూల్చివేసినట్లు తహశీల్దార్ రాజేశ్వర్ రెడ్డి తెలిపారు.. ఇప్పటికే తప్పుడు పత్రాలు సృష్టించి, అక్రమ నిర్మాణాలు చేపట్టినట్టు ఆరోపణలు ఉన్నాయని ఎమ్మార్వో తెలిపారు.. ప్రభుత్వ భూముల్లో కబ్జాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు పెడతామని దుండిగల్ తహశీల్దార్ హెచ్చరించారు..

సంబంధిత 120 ప్రభుత్వ భూమిలో, గతంలో చర్యలకు వెళ్ళిన రెవెన్యూ అధికారులపై, కబ్జాదారులు ఎదురు తిరిగిన సందర్భాలు ఎదురవ్వడంతో..! కేసులు

**పొలిటికల్ సఫరర్‌కి కేటాయించిన సర్వే నెంబర్ 120/1 కు బదులు, సర్వే నెం.120/28 ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపట్టడంపై దుండిగల్ తహశీల్దార్ రాజేశ్వర్ రెడ్డి స్పందించారు.. సంబంధిత వ్యక్తులకు కోర్టు ఆర్డర్ ఉన్నందున, ముందస్తుగా నోటీసులు జారీ చేశామని, అతి త్వరలో సంబంధిత అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ రాజేశ్వర్ రెడ్డి తెలిపారు.. ప్రభుత్వ భూముల ఆక్రమణలో ఎంతటి వారున్నా.. చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు..**

మల్లంపేట్ కేవిఆర్ లేఅవుట్ పార్కుస్థలాల కబ్జాపై సతీష్ ఫిర్యాదు..



# రూ.100 కోట్లు విలువైన పార్కుస్థలాల కబ్జాపై..!

# మున్సిపల్ నిర్లక్ష్యం

## కబ్జాదారులపై క్రిమినల్ కేసుల నమోదు చేయాలని ఆకుల సతీష్ డిమాండ్..




2024 ఏప్రిల్ నెలలో డిజిటల్ సర్వేతో పార్కులు గుర్తించి, హెచ్చరిక బోర్డు..

**లేఅవుట్ లోని 10 పార్కులు కబ్జాచేసి, తప్పుడు పత్రాలు సృష్టించి.. ఏకంగా వెంచర్ నిర్వాహకుని సంతకాలనే పోర్జరీచేసి సుమారు రూ.100 కోట్ల కుంభకోణంలో మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై పలు అనుమానాలకు తావిస్తోంది.. గత ప్రభుత్వంలో అధికార యంత్రాంగంపై పెత్తనం చెలాయించి..! నియంతృత్వ విధానాలను అమలు చేసిన ఆ ఇద్దరు అన్నదమ్ములే.. పార్కు స్థలాల కబ్జా వ్యవహారంలో కీలక సూత్రదారులుగా ఉన్నారని ఆరోపణలు వచ్చాయి.. గతేడాది ఆకుల సతీష్ ఫిర్యాదుతో వెలుగు చూసిన, మల్లంపేట్ కేవిఆర్ వ్యాలీ లేఅవుట్ లోని, 10 పార్కుల కబ్జా వ్యవహారంపై, సతీష్ శనివారం మరోసారి ఫిర్యాదు చేశారు..**

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, నవంబర్ 1:**

- శనివారం మరోసారి దుండిగల్ మున్సిపల్ అధికారులకు సతీష్ ఫిర్యాదు..
- పార్కు స్థలాల ఆక్రమణ..! అక్రమంగా తప్పుడు రిజిస్ట్రేషన్‌లు..
- 2024 ఏప్రిల్ నెలలో డిజిటల్ సర్వేతో గుర్తించిన మున్సిపల్ అధికారులు..
- నేటికీ కేసుల నమోదుకు ప్రయత్నం చేయక పోవడంపై మరోసారి ఫిర్యాదు..
- వెంచర్ నిర్వహకుడు కె.వి.రామరాజు పేరుతో సంతకాలు పోర్జరీ..

దుండిగల్ మున్సిపల్ అధికారులు ప్రమాదకర అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించడంలోనే కాదు..! రూ.100 కోట్లు విలువచేసే పార్కు స్థలాలు కబ్జా దారులపై కూడా ఉదాసీనతతోనే వ్యవహరిస్తారు.. గతేడాది దుండిగల్ మున్సిపల్ పరిధి మల్లంపేట్ కేవిఆర్ వ్యాలీ లేఅవుట్‌కి చెందిన ప్రజా పయోజనాలు, 10 పార్కుస్థలాలను లేఅవుట్‌ను విస్తరించి ప్లాట్‌లుగా సృష్టించారు.. చివరికి వెంచర్ నిర్వాహకుడు కె.వి.రామరాజు, తనే స్వయంగా విక్రయించినట్లు సంతకాలు పోర్జరీ చేశారు.. ఓ వ్యక్తిని రామరాజుగా చూపించి, తప్పుడు రిజిస్ట్రేషన్‌లతో కోట్లు గడించారు.. విషయం బయటకు పొక్కడంతో.. ఏడాదిన్నర క్రితం ఆకుల సతీష్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడంతో "తీగ లాగితే-డొంక కదిలింది"..! ఉన్నతాధికారుల ఆదేశాలతో హడావుడి చేశారు.. అప్పటి కమిషనర్ తోపాటు, ప్రస్తుత టౌన్‌ప్లానింగ్ అధికారిగా విధుల్లో ఉన్న సంజునా ఆధ్వర్యంలో 2024 ఏప్రిల్ 19వ తేదీన పార్కుస్థలాలపై డిజిటల్ సర్వే నిర్వహించారు..10 పార్కులను గుర్తించిన అధికారులు, ఖాళీగా ఉన్న పార్కు స్థలాల్లో హెచ్చరిక బోర్డులు కూడా పెట్టారు.. అప్పటికే కొన్ని పార్కు స్థలాల్లో నిర్మాణాలు కూడా ప్రారంభించారు.. ఇదంతా ఏడాదిన్నర క్రితం మాట.. ఆతర్వాత ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నట్టు, చర్యలకు స్వస్తి పలికారు.. నేటికీ చర్యల ఊసే లేకపోవడంతో, ఆకుల సతీష్ ఆధ్వర్యంలో మరోసారి దుండిగల్ మున్సిపల్ అధికారులకు శనివారం ఫిర్యాదు చేశారు..



2024 ఏప్రిల్‌లో మున్సిపల్ అధికారుల డిజిటల్ సర్వే.. అధికారుల వెంట నరేష్.. ఫైల్‌ఫోటో

## నేటికీ కబ్జాదారులపై కేసుపెట్టని మున్సిపల్..

పార్కుస్థలాల ఆక్రమణ దారులు.. దుండిగల్ మున్సిపల్ అధికారులను భయపెట్టారో..? లేక ప్రలోభాలకు గురిచేశారో తెలియదు కానీ..! సుమారు రూ.100 కోట్లు విలువైన లేఅవుట్ పార్కులపై, మున్సిపల్ నిర్లక్ష్యం వహించడం పలు అనుమానాలను రేకెత్తిస్తుందని ఆకుల సతీష్ తెలిపారు.. ఈ పార్కు కబ్జాలతో,సంబంధం ఉన్న ఆ ఇద్దరు బీఆర్ఎస్ నేతలు,తమ అనుచరుడు నరేష్‌తో గన్ కల్చర్‌ను కూడా పరిచయం చేశారని సతీష్ ఆరోపించారు.. సెటిల్మెంట్‌ల కోసం గన్ కొనుగోలు చేసిన నరేష్, మున్సిపల్ అధికారులు చేపట్టిన డిజిటల్ సర్వేలో అధికారులతోనే ఉండటం అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి..

# రూ.100 కోట్లు విలువైన పార్కుస్థలాల కబ్జాపై..! మున్సిపల్ నిర్లక్ష్యం..!



మల్లంపేట్ కేవీఆర్ లేవుట్‌లోని పార్కు స్థలంలో, హెచ్ఎండిఏ అనుమతుల కట్టడాలు.. ఫైల్‌ఫోటో..



కేవీఆర్ వ్యాలీలో పార్కు స్థలంలో పంచాయతీ అనుమతుల అక్రమ నిర్మాణం.. ఫైల్‌ఫోటో..



పెన్ పవర్

తెలంగాణ రౌండప్

మల్లంపేట్ పార్కు కబ్జాలపై ...

డిజిటల్ సర్వే

**పార్కుస్థలం కబ్జాలో కీలకపాత్ర పోషించిన వారిపై విచారణ జరపకుండా మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా..! సంబంధిత కె.వి.ఆర్ లేఔట్‌లో అప్పట్లో కూల్చివేసిన పార్క్ స్థలాలను, ప్రస్తుతం ఓ అధికార పార్టీ నేతతో నరేష్ అనే వ్యక్తి మళ్లీ చేతులు కలిపి క్రయవిక్రయాలు చేయడంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు.. కేవిఆర్ లేఅవుట్ పార్కుస్థలాల్లో నిర్మాణాలను కూల్చేసి, పార్కులను పరిరక్షించడానికి ఫెన్సింగ్ వేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, ఈశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, పాండు తదితరులు పాల్గొన్నారు**



పెన్ పవర్

తెలంగాణ రౌండప్

పార్కు స్థలాలకు..!

హెచ్ఎండిఏ నిర్మాణ అనుమతులు..!

## పార్కుస్థలాల కబ్జాలపై కె.వి.రామరాజు ఫిర్యాదు..

నిజానికి విలువైన పార్కుస్థలం కబ్జా వ్యవహారంలో, మున్సిపల్ అధికారులు కేసును నమోదు చేయాలి.. కానీ ఆ ఇద్దరు అన్నదమ్ముల సిఫార్సులతో నిర్లక్ష్యం వహించారు.. అదే సమయంలో గాజులరామారం లోని ఓ బార్ అండ్ రెస్టారెంట్ వద్ద కాల్పులు జరపడం,ఓవైపు పోలీసుల విచారణ.. మరోవైపు పార్కుస్థలం కబ్జాపై కె.వి.రామరాజు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా, కాల్పుల కేసు మలుపు తిరిగింది.. నిందితులపై పోలీసులు కేసునమోదు చేసినా..పార్కుస్థలం కబ్జాపై మాత్రం మున్సిపల్ అధికారులు నేటికీ ఫిర్యాదు చేయకపోవడం శోచనీయం..



తెలంగాణ రౌండప్ TELANGANA ROUNDUP | పెన్ పవర్ | 20 శనివారం, ఏప్రిల్ 2024

మల్లంపేట్ పార్కు కబ్జాలపై.. డిజిటల్ సర్వే..

epaperpenpower.in 20 Apr 2024 - Page 2



పార్కు స్థలాలకు..! హెచ్ఎండిఏ నిర్మాణ అనుమతులు..!

epaperpenpower.in 07 May 2024 - Page 2

## కరీంనగర్ జిల్లాలో ధాన్యం దొంగకు దేహశుద్ధి చేసిన స్థానికులు... బంధించి పోలీసులకు అప్పగింత

**హైదరాబాద్ పెన్ పవర్::**కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం రంగపేట ఐకేపీ సెంటర్ వద్ద వరి ధాన్యం చోరీ కలకలం సృష్టిస్తుంది. రైతులు గోపు శ్రీనివాస్ రెడ్డి, సల్లా రాజిరెడ్డి లు చేతికందిన వారి ధాన్యాన్ని ఐకేపి సెంటర్ లో పోశాడు.అర్ధరాత్రి ఇద్దరు వ్యక్తులు ధాన్యం రాశుల వద్దకు చేరుకుని 20 గన్నీ బ్యాగ్ లలో ధాన్యం నింపి ట్రాలీ ఆటోలో ఎక్కించే ప్రయత్నం చేస్తుండగా స్థానికులు గమనించి రైతులకు సమాచారం అందించారు. వెంటనే రైతులుఅక్కడికి చేరగా ఒకరు పరారు కాక మరొకరు చిక్కారు. పట్టుబడ్డ వ్యక్తిని ట్రాలీ ఆటోకే కట్టేసి దేహశుద్ధి చేశారు. బంధించి పోలీసులకు అప్పగించారు. పట్టుబడ్డ వ్యక్తి మానకొండూరు కు చెందిన జహీద్ గా గుర్తించారు. రైతుశ్రీనివాస్ రెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పరారీలో ఉన్న మరో వ్యక్తి కోసం పోలీసులు గాలిస్తున్నారు. అసలే మోంథా తుఫాన్ ఎఫెక్ట్ తో చేతికందే దశలో ఉన్న పంట నష్టపోయిరైతన్నలు ఆవేదనతో ఆందోళన చెందుతుంటే రైతుల రెక్కల కష్టాన్ని దోచుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.

## నరకయాత్రగా మారిన నేషనల్ హై వే

**హైదరాబాద్ పెన్ పవర్:** హైద్రాబాద్ టూ విజయవాడ నేషనల్ హైవేపై వాహనదారులు నరకయాతన పడుతున్నారు. రెండు రోజులుగా.. చిట్యాల రైల్వే బ్రిడ్జి కిందికి వరద, బురద చేరుతోంది. నాలుగు రోజులుగా నేషనల్ హైవేపై చెరువునుతలపిస్తుంది. నీరు తొలగించకుండా రోడ్డు భద్రతను అధికారులు గాలికొదిలేసారు. నిత్యం రద్దీగా ఉండే హైవేపై ప్రమాదకరంగా ప్రయాణం మారింది. రైల్వే బ్రిడ్జి కింద నుంచి వాహనాలు నెమ్మదిగా కదులుతుండడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. హైద్రాబాద్ టూ విజయవాడ హైవేపై కిలోమీటర్ల మేర వాహనాలు

నిలుస్తున్నాయి. చిట్యాల వద్ద ఫ్లైఓవర్ నిర్మాణ పనుల నేపద్యంలో ట్రాఫిక్ మరింత పెరుగుతోంది. ట్రాఫిక్ నియంత్రణలో అధికారయంత్రాంగం పూర్తిగా చేతులెత్తేసింది.

## నూతన వైద్య విధానాలతో మెరుగైన వెరికోస్ చికిత్సలు

**హైదరాబాద్ పెన్ పవర్:** వైద్య విధానంలో వస్తున్న నూతన పద్ధతులతో మెరుగైన చికిత్సలు అందించగలుగుతున్నట్లు ఎవిస్ వాస్కులర్ సెంటర్ వ్యవస్థాపకులు డాక్టర్ రాజా వి. కప్పల అన్నారు. ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ. ప్రస్తుతం వెరికోస్ వెయిన్స్ తో బాధపడుతున్న వారికి ఆధునిక చికిత్స పద్ధతులు అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రత్యేక ఇంజక్షన్ ద్వారా వెరికో వైన్స్ తో ఇబ్బంది పడుతున్న రోగులకు ఎలాంటి గాయాలు లేకుండా చికిత్సలు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. ఇంజక్షన్ ద్వారా ప్రత్యేక మిశ్రమాన్ని పంపి లో లోపడనే కరిగిపోయే విధంగా చేస్తున్నట్లు చెప్పారు.

## కాశీబుగ్గ ఆలయం పూర్తి గా ప్రైవేట్ వ్యక్తులు అధీనం లో ఉన్న దేవాలయం

**హైదరాబాద్ పెన్ పవర్:**శ్రీకాకుళం జిల్లా కాశిబుగ్గ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన దురదృష్టకర ఘటనపై దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ ఆలయం పూర్తిగా ప్రైవేట్ వ్యక్తుల ఆధీనంలో నడుస్తున్నదని, దేవాదాయ శాఖకు లేదా ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదని మంత్రి స్పష్టం చేశారు. సుమారు 2000 మందిని మాత్రమే పట్టే ఈ దేవస్థానానికి ఒక్కసారిగా 25 వేల మంది భక్తులు రావడంతో ఈ ఘటన చోటు చేసుకుందని తెలిపారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై తక్షణ చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రైవేట్ వ్యక్తుల ఆధీనంలో నడుస్తున్న ఆలయాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.? ఇంతమంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నప్పటికీ, ప్రైవేట్ వ్యక్తులు ఎటువంటి సమాచారం ప్రభుత్వానికి లేదా దేవాదాయ శాఖకు అందించలేదని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు.

## డీసీఎం ఢీకొని ఏఎస్ఐ మృతి

**హైదరాబాద్ పెన్ పవర్:** పేట్ బషీరాబాద్ పియస్ పరిధిలోని పి.ఎస్.ఆర్ గార్డెన్ లో వాటర్ ట్యాంకర్ ఢీకోని ఏఎస్ఐ దేవిసింగ్(60)మృతి చెందారు. స్థానిక పియస్.ఆర్ గార్డెన్ లో పోలీసులు పరేడ్ నిర్వహించారు. హెల్త్ ప్రాబ్లమ్ తో పరేడ్ లో పాల్గొనకుండా పేట్ బషీరాబాద్ ఏఎస్ఐ పక్కన నిలబడ్డాడు. ఆ సమయంలో వాటర్ ట్యాంకర్(డిసియం) ఢీకొట్టి అక్కడికక్కడే మృతి చెందారు. ..

## కృష్ణనగర్లో జోరుగా జూబ్లీహిల్స్ బైఎలక్షన్ ప్రచారం

**హైదరాబాద్ పెన్ పవర్:**జూబ్లీహిల్స్ బైఎలక్షన్ సందర్భంగా ఈరోజు కృష్ణనగర్లో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ పాల్గొని ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడారు. ఈ సందర్భంగా నటుడు సుమన్ కాంగ్రెస్ తరపున నవీన్ యాదవ్కు మద్దతుగా ప్రచారం చేయడం విశేషం. దీనిపై స్పందించిన నవీన్ యాదవ్, "మా ఇంటి బాబుకి టికెట్ రావడం చాలా సంతోషంగా ఉంది. కాలనీవాసులు, బస్తీ ప్రజలు ఎంతో ఆప్యాయంగా స్పందించారు" అని తెలిపారు. ప్రచార కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ విజయం ఖాయం

**హైదరాబాద్ పెన్ పవర్:**జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసుఫ్ గూడ డివిజన్ కృష్ణ నగర్ "బీ" బ్లాక్ మరియు "సీ" బ్లాక్ లో కాంగ్రెస్ నేతలు జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ –శివ సేన రెడ్డి, షాద్ నగర్ ఎమ్మెల్యే శంకరయ్య, మిర్యాల గూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, హీరో సుమన్, అభ్యర్థి నవీన్ యాదవ్ గారు.. స్థానిక నాయకులు.. కార్యకర్తలు.. తదితరులు పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా నేతలు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం ఈ రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు..ఆరు గ్యారంటీల అమలులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, తదితర పథకాల్ని లబ్ధిదారులకు అందిస్తున్నామని



చెప్పారు.. చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్అభ్యర్థి నవీన్ యాదవ్ ను ఆశీర్వదించాలని అభ్యర్థించారు..మీ అందరి సహకారంతో కాంగ్రెస్ అభ్యర్థి భారీ మెజారిటీతో గెలిచి, ఈ ప్రాంతాన్ని మరింత ఆధునికంగా తీర్చిదిద్దుతాం.. రోడ్లు, డ్రైనేజీ, పార్కులు, సీసీ కెమెరాలు, వైఫై జోన్లు అన్నీ అందుబాటులోకి తెస్తాం" అని హామీ ఇచ్చారు..మాజీ ముఖ్యమంత్రి కెసీఆర్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని, ఇష్టారీతిన వ్యవహరించి రూ. 8 లక్షల కోట్ల అప్పులు చేశారని, వేల కోట్ల రూపాయలు దోచుకున్నారని రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని వివరించారు. అయినప్పటి అభివృద్ధి, సంక్షేమ పథకాలను కొనసాగిస్తామని వెల్లడించారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయమని, ప్రజలు మరోసారి పార్టీకి అవకాశం ఇస్తారని నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు..

# స్మార్ట్ ఛాయిస్ ఫర్ స్మార్టర్ హెల్త్

## స్ప్రింట్ డయగ్నస్టిక్స్ "వెల్నెస్ ఫ్యామిలీ కార్డ్ ఆవిష్కరణ

**హైదరాబాద్ పెన్ పవర్:**వెల్నెస్ ఫ్యామిలీ కార్డ్"లిలిను జూబ్లీ హిల్స్ బ్రాంచ్లో ఘనంగా ఆవిష్కరించింది. ప్రతి కుటుంబానికి నాణ్యమైన, చవకైన డయగ్నస్టిక్ సేవలను అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ డా. అలీ (భారతీయ నటుడు, నిర్మాత, టెలివిజన్ ప్రెజెంటర్, అతిథిగా డా. మాదాల రవి (భారతీయ నటుడు, నిర్మాత, ఎంఏఏ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్) హాజరయ్యారు.

ఈ వెల్నెస్ ఫ్యామిలీ కార్డ్ ద్వారా వినియోగదారులకు ప్రత్యేక రాయితీలు అందుబాటులో ఉంటాయి ు ల్యాబ్ డయగ్నస్టిక్స్, సీటీ/ఎంఆర్ఐ స్కాన్లు, క్యాన్సర్ %ఁ% ట్యూమర్ మార్కర్ టెస్టులపై 25%, ఎలక్ట్రోడయగ్నస్టిక్ సర్వీసులపై 15%, అలాగే హెల్త్ చెకప్ ప్యాకేజీలపై 10% రాయితీ ు ఇవన్నీ కేవలం రూ.200 వార్షిక చార్జ్లో లభిస్తాయి.

ఈ సందర్భంగా డా. అలీ మాట్లాడుతూ, "ఇప్పటి జీవనశైలిలో అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. అలాంటి సమయంలో సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం చాలా అవసరం. స్ప్రింట్ డయగ్నస్టిక్స్ 'వెల్నెస్ ఫ్యామిలీ కార్డ్' ఒక అద్భుతమైన ఆలోచన. ఇది కేవలం డిస్కౌంట్ కార్డ్ మాత్రమే కాదు ు ప్రతి కుటుంబం ముందస్తుగా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలనే అవగాహన కలిగించే శుభారంభం. ఇలాంటి కార్యక్రమాలు సమాజాన్ని ఆరోగ్యవంతం చేసే దిశగా మార్గం చూపుతాయి." అని అన్నారు.

డా. మాదాల రవి మాట్లాడుతూ, "ఆరోగ్య సేవలు ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలి. స్ప్రింట్ డయగ్నస్టిక్స్ ఆ అవసరాన్ని అర్థం చేసుకొని ముందడుగు వేసింది. తక్కువ ఖర్చుతో అధునాతన డయగ్నస్టిక్ సర్వీసులను అందించడం ద్వారా ప్రజల్లో ఆరోగ్య జాగృతి పెంచడం నిజంగా అభినందనీయమైన విషయం. ఈ కార్యక్రమం మరెన్నో కుటుంబాలకు ప్రయోజనం చేకూరుస్తుంది." అని తెలిపారు.

# పిడుగురాళ్ల ఐ.ఎం.ఏ ఆధ్వర్యంలో నిరంతర వైద్య విద్యా కార్యక్రమం

**హైదరాబాద్ పెన్ పవర్:**,ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐ.ఎం.ఏ) పిడుగురాళ్ల బ్రాంచ్ అధ్యక్షులు డాక్టర్ ధూళిపాళ్ల భరత్ కుమార్ ఆధ్వర్యంలో పిడుగురాళ్ల ఐ.ఎం.ఏ హాల్లో నిరంతర వైద్య విద్యా కార్యక్రమం (సి.ఎమ్.ఈ) విజయవంతంగా శుక్రవారం రాత్రి నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఓమెగా హాస్పిటల్స్, గుంటూరు కు చెందిన నిపుణ వైద్యులు పాల్గొని, తాజా క్యాన్సర్ చికిత్సలో ఆధునిక వైద్య పద్ధతులపై ప్రసంగించారు. డా. ఎన్.వి.ఎస్. ప్రవీణ్, కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ క్యాన్సర్ రోగులకు ప్రిసిషన్ రేడియోథెరపీ ప్రయోజనాలను వివరించారు. అధ్యక్షులు డా. భరత్ కుమార్ మాట్లాడుతూ, నిరంతర వైద్య విద్య కార్యక్రమాలు వైద్యుల నాలెడ్జిని కాలానికి అనుగుణంగా అప్డేట్ చేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని, దీనివల్ల రోగులకు మరింత మెరుగైన వైద్యం అందించగలమని తెలిపారు. ఇటువంటి సి.ఎమ్.ఈ కార్యక్రమాలు మన ప్రాంత ప్రజలకు గుణాత్మక వైద్యం అందించడంలో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ సి.ఎమ్.ఈ లో అనేకమంది వైద్యులు పాల్గొని ప్రశ్నోత్తర కార్యక్రమంలో చురుకుగా చర్చించారు. అనంతరం పాల్గొన్న ఒమేగా హాస్పిటల్స్ వైద్యులను అభినందించి సన్మానించారు. తదుపరి విందు ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినవారిలో అధ్యక్షుడు డా.ధూళిపాళ్ల భరత్ కుమార్, సెక్రటరీ డా. బొర్రా రామ్ ప్రసాద్, ఉపాధ్యక్షుడు డా.సునీల్ కుమార్, ట్రెజరర్ డా.అలా సాంబశివరావు ప్రత్యేక కృషి అభినందనీయము

# మాజీ ప్రధాని నెహ్రూ పై ప్రధాని నరేంద్ర మోడీ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి - మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ పెన్ పవర్:**స్వాతంత్ర ఉద్యమం గురించి తెలవని ప్రధాని నరేంద్ర మోడీ నెహ్రూ నీ అవమానించే విధంగా మాట్లాడుతూ పాక్ అక్రమత కశ్మీర్ గురించి మాట్లాడుతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

ప్రధాన మంత్రి చరిత్ర తెలుసుకోండి. ఆనాడు హైదరాబాద్ నిజాం నవాబు ముస్లిం ప్రజలు హిందువులు.. రాజు కోరుకున్నారు పాకిస్థాన్ లో కలవాలి అని ప్రజలు భారతదేశంలో విలీనం కావాలని కోరుకున్నారు. జమ్మూ కాశ్మీర్ ప్రాంతంలో ఆనాటి రాజు హరిసింగ్ హిందువు ప్రజలు ముస్లింలు ..ప్రజలు పాకిస్తాన్ లో కావాలంటే రాజు భారతదేశంలో విలీనం కావాలనుకున్నారు..ఇది చరిత్ర. నెహ్రూ రి ఆలోచన మేరకు సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ ఈ రెండు అంశాలు పరిశీలించారు.. అనాడు స్వాతంత్ర్య ఉద్యమంలో లేని చరిత్ర ..ఎన్నడూ కూడా భారత రాజ్యాంగంలో భారత దేశ నిర్మాణానికి ఉపయోగపడని మీరు నెహ్రూ గారిని విమర్శించేదాక దిగజారారని అన్నారు. గాంధీ కుటుంబం పైన స్వతంత్రంలో అహింసా పద్ధతిలో స్వాతంత్రం సాధించిన గాంధీజీ పట్ల ,ఉక్కు మహిళా ఆయన ఇందిరా గాంధీ పట్ల ద్వేషభావం పెంచుకొని మాట్లాడుతున్నారు.. ఈవిధంగా అవమానపరిచే విధంగా మాట్లాడితే భారతదేశ ప్రజలు ఊరుకోరు చరిత్ర క్షమించదు. మీరు చరిత్రలో హీనులుగా మారకుండా ఉండాలంటే ఇలాంటి వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్ననని అన్నారు.

# గుండ్లకమ్మ వాగు పూడిక తీసి వరదల నుంచి పలుకాలనీల ప్రజలను కాపాడండి

**హైదరాబాద్ పెన్ పవర్:**పట్టణంలో నంద్యాల రోడ్డు నుంచి దుద్యాల రోడ్డు లోని బోనాసి వాగు వరకు ప్రవహించే గుండ్ల కమ్మ వాగులో పూడిక తీసి వరదల నుంచి పలు కాలనీలో ప్రజలను కాపాడాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, పట్టణ నాయకులు డి రామ్ నాయక్, శాఖ కార్యదర్శి ఏ. సురేంద్ర లు సంబంధిత అధికారులను కోరారు.

శని వారం పట్టణంలోని సుదర్శన వర్మ భవన్ నందు శాఖ సమావేశం జి. నాగేశ్వరావు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో గుండ్లకమ్మ వెంబడి పలు కాలనీలో ప్రజలు అతనేక సంవత్సరాల నుంచి కాపురం ఉంటా ఉన్నారు కానీ గుండ్లకమ్మ వాగులో పూడిక తీయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నడంతో వహిస్తుండడంతో పకృతి వైపరీతం కన్నెర చేసినప్పుడు ఆ వాగు వెంబటి ఉన్న హుస్సేన్ సా నగర్ లక్ష్మీ నగర్ పద్మావతి నగర్ ఏకలవ్య నగర్ ఇంద్రానగర్ గరీబ్ నగర్ తదితర కాలనీలో ప్రజలు వరదలకు పలు ఇబ్బందులు పడుతున్న అధికారులు కంటి తుడుపు చర్యగా చర్యలు చేపడతారు తప్ప శాశ్వత పరిష్కారం చేసే వైపు అడుగులు వేసే అటువంటి పరిస్థితుల్లో లేరు కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు గుండ కమ్మ వాగులో పూడిక తీసి తవారి గోడ నిర్మించి పట్టణంలోని పలు కాలనీలో ప్రజలను వరదల నుంచి కాపాడాలని వారు సిపిఎం పార్టీగా డిమాండ్ చేశారు. గత వారం రోజులుగా భారీ వర్షాల వల్ల ఇళ్లలోకి నీరు వచ్చిన వారి అందరికీ నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ నాయకులు తుమ్మలూరు శివకుమార్, ఏ. కిరణ్, సుబ్బయ్య, నబి తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చెరువు తాండలో కోటి సంతకాల కార్యక్రమం



**హైదరాబాద్ పెన్ పవర్:**మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి నాయకులు శ్రీకారం చుట్టారు. శనివారం రోజున మండల పరిధిలోని గల చెరువు తాండ గ్రామంలో తుగ్గలి మండల జడ్పిటిసి పులికొండ నాయక్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్,స్వామి నాయక్,రాము నాయక్ లు గ్రామ ప్రజల ద్వారా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వలన ప్రజల ఆరోగ్యం కు భద్రత లేకుండా పోతుందని వారు తెలియజేశారు.మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నడపడం ద్వారా పేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు మరియు ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని వారు తెలియజేశారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ జరిగితే పెద్ద విద్యార్థులకు వైద్య విద్య దూరమవుతుందని,ఫీజుల భరించలేక పేద ప్రజలకు భారమవుతుందని, నాణ్యమైన ఉచిత విద్య అందుబాటులో లేకుండా పోతుందని,ప్రజా ఆరోగ్య వ్యవస్థ క్షీణిస్తుందని వారు ప్రజలకు తెలియజేసి ప్రజల నుండి సంతకాలను సేకరించారు.కోటి సంతకాల కరపత్రాలను సేకరించి వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ కు అందజేసి, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిలిపివేసే విధంగా చర్యలు చేపడతారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు, చెరువు తాండ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జెఎన్ టియులో బీటెక్ విద్యార్థి ఆత్మహత్య

**హైదరాబాద్ పెన్ పవర్:** బీటెక్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన హైదరబాద్ లోని జెఎన్ టియులో జరిగింది. సూర్యాపేట జిల్లా మోతె మండలం పెద్దరాజు తండాకు చెందిన విద్యార్థి భానోతు రవీందర్ నాయక్ (21) జెఎన్ టియులో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. జెఎన్ టియు హాస్టల్ గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. విద్యార్థి రవీందర్ ఆత్మహత్యపై తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఘటన యాజమాన్యమే బాధ్యత వహించాలంటూ మృతుడి బంధువుల ఆందోళన చేపట్టారు. కాలేజీ వద్ద ఉద్రిక్తత నెలకొనడంతో పోలీసులు రంగంలోకి దిగారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది

## కాశీబుగ్గ విషాదంపై ప్రధాని నరేంద్ర మోడీ, ఏపి సిఎం చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి

**హైదరాబాద్ పెన్ పవర్:** శ్రీకాకుళం కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగే విషాదంపై ప్రధాని నరేంద్ర మోడీ, ఏపి సిఎం చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి చెందారు. మృతుల కుటుంబాలకు చంద్రబాబు, మోడీ ప్రగాఢ సంతాపం తెలిపారు. మృతులకు రూ.2 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ఇస్తామని కేంద్రం ప్రకటించింది. గాయాల పాలైన వారికి రూ.50 వేలు చొప్పున పరిహారం ఇస్తామని మోడీ ప్రభుత్వం వెల్లడించింది. దురదృష్టకర ఘటనలో భక్తుల మరణం అత్యంత విషాదకరమని, తొక్కిసలాట తీవ్రంగా కలచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన 'ఎక్స్' లో చంద్రబాబు ట్వీట్ చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని, ఘటనా స్థలికి వెళ్లి సహాయక చర్యలు పర్యవేక్షించాలని చంద్రబాబు అధికారులకు ఆదేశించారు.

## జిఎన్ఎస్ఎస్,స్పెషల్ కలెక్టర్ గా ఆదర్శ్ రాజేంద్రన్

**హైదరాబాద్ పెన్ పవర్:** అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ జీఎన్ఎస్ఎస్ స్పెషల్ కలెక్టర్ గా అదనపు బాధ్యతలను స్వీకరించారు.ఇప్పటి వరకు జిఎన్ఎస్ఎస్ (ఎల్.ఏ.) స్పెషల్ కలెక్టర్ (ఎఫ్.ఏ.సి.)గా విధులు నిర్వహించిన ఎస్. నీలమయ్య రిలీవ్ అవ్వడంతో ఆ స్థానాన్ని అన్నమయ్య జిల్లా జేసీ ఆదర్శ్ రాజేంద్రన్ కు అదనంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కేటాయించడం జరిగింది. ఆ మేరకు అన్నమయ్య జిల్లా జేసీ ఛాంబర్ లో జిఎన్ఎస్ఎస్ (ఎల్.ఏ.), కడప స్పెషల్ కలెక్టర్ గా ఆదర్శ్ రాజేంద్రన్ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగాలేరు – నగరి సుజల స్రవంతి ప్రాజెక్టు పథకంలో భాగంగా అన్ని రకాల భూసేకరణ, పరిహారం, విస్తరణ సంబంధిత అన్నిరకాల పరిపాలన వ్యవహారాలను సమర్థవంతంగా పెండింగ్ లేకుండా చర్యలు చేపడతామన్నారు.

## సెల్‌లో పబ్జీ గేమ్ ఆడుకుంటున్న యువకుడిపై కత్తితో దాడి చేయడంతో మృతి

**హైదరాబాద్ పెన్ పవర్:** కాకినాడ జిల్లా జగ్గంపేటలో దారుణం చోటుచేసుకుంది. సెల్‌లో పబ్జీ గేమ్ ఆడుకుంటున్న యువకుడిపై కత్తితో దాడి చేయడంతో మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... గుండేపల్లి మండలం ఎర్రంపాలెంలో గత రాత్రి ఒక ఇంటి వద్ద స్నేహితుడు చందుతో కలిసి బుంగ బాబ్జీ సెల్ ఫోన్ లో పబ్జీ గేమ్ ఆడుతున్నాడు. గేమ్ ఆపి ఇంటికి వెళ్లిపోవాలని కాకడ చిన్ని అనే స్థానికుడు హెచ్చరించాడు. మాట వినకపోవడంతో ఆగ్రహంతో ఇంటికి వెళ్లి కత్తి తెచ్చి బాబ్జీ మెడపై చిన్ని నరికాడు. ఆసుపత్రికి తరలిస్తుండగా బాబ్జీ మృతి చెందాడు. గుండేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

## కాశీబుగ్గ తొక్కిసలాటపై విచారణ

**శ్రీకాకుళం: పెన్ పవర్:**కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనపై హోంమంత్రి అనిత సమగ్ర విచారణకు ఆదేశించారు.సహాయ చర్యలను ముమ్మరం చేయాలని అధికారులకు సూచించారు. ఇటు, మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే గౌతు శిరీష.. కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయానికి చేరుకున్నారు. బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

## తొక్కిసలాట ఘటన తీవ్రంగా కలిచివేసింది

**హైదరాబాద్ పెన్ పవర్:**కాశీబుగ్గ తొక్కిసలాట ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విచారం వ్యక్తం చేశారు. తొక్కిసలాట ఘటన తీవ్రంగా కలిచివేసిందన్నారు. ఈ ప్రమాదంలో 10 మంది చనిపోవటం దురదృష్టకరమన్నారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. స్వామివారి దర్శనానికి వేలాదిగా భక్తులు పోటెత్తడంతో తొక్కిసలాట జరిగిందని తెలిపారు.

## ఆత్మకూరు అర్బన్ సీఐ రాముకు సీఎం సత్కారం

**అత్మాకూరు: పెన్ పవర్:**మొంథా తుఫాన్ సమయంలో ఆత్మకూరు అర్బన్ సీఐ రాము చేసిన నిస్వార్థ అంకితభావ సేవలకు సీఎం చంద్రబాబు ప్రశంసలు అందుకున్నారు. శనివారం ఉండవల్లి సీఎం క్యాంప్ కార్యాలయంలో సీఐ రాముకు గౌరవ సత్కారం లభించింది.సిద్దాపురం చెరువు, భవనాసి నది, వడ్ల రామాపురం చెరువు ఉప్పొంగే ప్రమాదాన్ని ముందుగానే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయడంలో సీఐ రాము కీలకపాత్ర వహించారు. వరద ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ, విపత్కర పరిస్థితుల్లో నిస్వార్థ సేవలకు అయనకు గుర్తింపు లభించింది.

## ఎనిమిది మంది ఐఏఎస్ అధికారుల బదిలీ

**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చే సింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రా మకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఫ్లాగ్‌షిప్ అభివృద్ధి కార్యక్రమాల అమలు విభాగం ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా సవ్యసాచి ఘోష్‌ను ప్రభు త్వం నియమించింది. ఈయన దీంతోపాటు సం క్షేమశాఖ ప్రత్యేక సిఎస్‌గా కొనసాగనున్నారు. ర వాణా శాఖ కమిషనర్‌గా కె.ఇలంబర్తిని నియమించడంతో పాటు పశుసంవర్ధకశాఖ కార్యదర్శి గా ఆయనకు అదనపు బాధ్యతలను అప్పగించా రు. గిరిజన సంక్షేమ కార్యదర్శి, కమిషనర్‌గా అ నితా రామచంద్రన్‌కు అదనపు బాధ్యతలు అప్పగించనున్నారు. జీఏడి పొలిటికల్ ఇన్‌చార్జీగా ఇ. శ్రీధర్‌కు అదనపు బాధ్యతలు, ఆయిల్‌ఫెడ్ ఎండి గా యాస్మిన్ భాషాకు అదనపు బాధ్యతలు, ఎస్సీ అభివృద్ధి కమిషనర్‌గా జి. జితేందర్ రెడ్డిని నియమించడంతో పాటు ఎస్సీ సహకార సంస్థ ఎండి గా అదనపు బాధ్యతలు కల్పించారు. ఇక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు ప్రత్యేక కార్యదర్శిగా సైదులుకు ఇన్‌చార్జీ బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. ప్రస్తుతం సిఎస్ వద్దే మెట్రో పాలిటన్ అర్బన్ డెవలప్‌మెంట్ కార్యదర్శి బాధ్యతలను ఉంచుకున్నారు.

# అక్టోబర్ నెల లో రికార్డు స్థాయిలో జీఎస్టీ వసూళ్లు




**హైదరాబాద్ పెన్ పవర్:**బీఅక్టోబర్ మాసంలో జీఎస్టీ వసూళ్లు రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. దాదాపు రూ.1.95లక్షల కోట్లు జీఎస్టీ వసూళ్లయ్యాయి. గతేడాది ఇదే నెలతో పోలిస్తే 4.6శాతం పెరిగాయి. 2024 అక్టోబర్ మాసంలో జీఎస్టీ వసూళ్లు రూ.1.87లక్షలుగా ఉన్నాయి. సెంట్రల్ జీఎస్టీ , స్టేట్ జీఎస్టీ (SGST), ఇంటిగ్రేటెడ్ GST (IGST) అన్నీ అక్టోబర్ నెలలో వృద్ధిని నమోదు చేయగా.. సెస్ వసూళ్లు మాత్రం తగ్గాయి. 2025–26 ఆర్థిక సంవత్సరం మొదటి ఏడు నెలల్లో (ఏప్రిల్–అక్టోబర్) మొత్తం జీఎస్టీ వసూళ్లు 9 శాతం వృద్ధిని నమోదు చేశాయి. 2017లో జీఎస్టీని అమలు చేసినప్పటి నుంచి ఇదే అత్యధికం.భారత జీఎస్టీ వ్యవస్థ 2024–25లో రూ.22.08 లక్షల కోట్ల రికార్డు స్థూల వసూళ్లతో మైలురాయిని సాధించింది. ఇదిలా ఉండగా.. అక్టోబర్ నెలలో జీఎస్టీ రూ.1.87 లక్షల కోట్లు వసూలు జరిగాయి. ఆ మొత్తం 1.96 లక్షల కోట్లకు చేరింది. ఈ ఏడాది ఆగస్టులో ఈ మొత్తం రూ.1.86 లక్షలు కోట్లు వసూలవగా.. సెప్టెంబర్‌లో 1.89 లక్షలు కోట్లుగా నమోదైందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ గణాంకాలు తెలిపాయి. గతేడాదితో పోల్చినప్పుడు 4.6 శాతం వృద్ధి నమోదైంది. అయితే, గడిచిన నెలలతో పోల్చి చూస్తే సగటున 9 శాతం వృద్ధి కంటే తక్కువ నమోదైంది. అక్టోబర్ జీఎస్టీ వసూళ్లలో రూ.1.45 లక్షల కోట్లు దేశీయ వినియోగం నుంచి.. దిగుమతులపై సుంకాల ద్వారా రూ.50,884 కోట్లు వచ్చాయి. జీఎస్టీ రిఫండ్స్ రూ.26,934 కోట్లు మినహాయిస్తే.. నికర జీఎస్టీ వసూళ్లు రూ.1.69 లక్షల కోట్లుగా నమోదయ్యాయని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ పేర్కొంది.ఇదిలా ఉండగా.. దసరా సమయంలో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణలు అమలులోకి తీసుకువచ్చిన విషయం తెలిసిందే. చాలా వస్తువులపై కేంద్రం జీఎస్టీని తగ్గించింది. దాంతో దసరా నవరాత్రి, దీపావళి దీపావళి సమయంలో భారీగా కొనుగోళ్లు జరిగాయి. జీఎస్టీ రేట్ల సవరణ తర్వాత వినియోగదారుల నుంచి డిమాండ్ కనిపించిందని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. ఈ ఏడాది వినియోగం మరో పదిశాతానికిపైగా పెరిగే అవకాశాలున్నాయి. దాంతో అదనంగా రూ.20లక్షల కోట్ల మేర కొనుగోళ్లు జరగవచ్చని అంచనా వేస్తున్నారు. పండగ సీజన్‌లో వినియోగదారుల నుంచి బలమైన డిమాండ్, పన్ను విధానం, పెరుగుతున్న వినియోగం జీఎస్టీ వసూళ్లు పెరిగేందుకు కారణమని వినియోగం, పన్ను చెల్లింపులు సరైన దిశలో సాగుతున్నాయనేందుకు ఇది సానుకూలమని సూచికని కేపీఎంజీ ఇండియా భాగస్వామి అభిషేక్ జైన్ పేర్కొన్నారు.

# ఇకపై నుంచి నలుగురు నామినీలను ఎంపిక చేసుకునే వీలు

## బ్యాంకు ఖాతాదారులకు అలెర్ట్. బ్యాంకు నిబంధనల్లో కీలక మార్పులు




**న్యూ డిల్లీ నవంబర్ 1 పెన్ పవర్:** బ్యాంకు ఖాతాదారులకు అలెర్ట్. బ్యాంకు నిబంధనల్లో కీలక మార్పులు జరుగబోతున్నాయి. మారిన నిబంధనలు నేటి (నవంబర్ ఒకటి) నుంచి అమలులోకి వచ్చాయి. ఇటీవల కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ బ్యాంక్ అకౌంట్ల నామినీల విషయంలో కీలక మార్పులు చేసింది. ఇకపై నుంచి నలుగురు నామినీలను ఎంపిక చేసుకునే వీలు కల్పించింది. దాంతో బ్యాంకింగ్ సిస్టమ్‌లో క్లెయిమ్ సెటిల్‌మెంట్ మరింత సులభతరం కానున్నది. ఇందు కోసం కేంద్రం బ్యాంకింగ్ చట్టాలు (సవరణ) యాక్ట్‌లో మార్పులు చేసింది.బ్యాంకు నామినీలను నలుగురిని ఎంపిక చేసుకునేందుకు అవకాశం ఉండడంతో ఖాతాదారులకు ఉపయోగకరంగా ఉండనున్నది. వాస్తవానికి గతంలో ఈ పరిమితి ఇద్దరికి మాత్రమే అవకాశం ఉండేది. తాజాగా నలుగురు నామినీలు కలిగి ఉండడంతో వ్యక్తులు వారి నిధులు, ఆస్తులపై ఎక్కువ నియంత్రణను కలిగి ఉండనున్నారు. ఈ చర్య క్లెయిమ్ సెటిల్‌మెంట్ ప్రక్రియను మరింత పారదర్శకంగా, సులభంగా, క్రమబద్ధీకరించడానికి కేంద్రం ఈ మార్పులు చేసింది. కొత్త నిబంధనల ప్రకారం బ్యాంకులు.. నామినీ ఈమెయిల్ ఐడీ, మొబైల్ నంబర్‌ను తప్పనిసరిగా రికార్డు చేయాల్సి ఉంటుంది. బ్యాంక్ ఖాతాదారుల నిధులను రక్షించేందుకు, ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో త్వరిత క్లెయిమ్ సెటిల్‌మెంట్‌ను నిర్ధారించేందుకు ఈ మార్పును అమలులోకి తీసుకువస్తున్నది. ఇది బ్యాంక్ వ్యవస్థలో జవాబుదారీతనం పెంచుతుంది. స్పష్టమైన సమాచార నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేస్తుంది.బ్యాంకింగ్ చట్టాల (సవరణ) చట్టం–2025 ప్రకారం.. బ్యాంకులు ప్రస్తుతం నలుగురు నామినీలను యాడ్ చేసేందుకు అనుమతి ఉంటుంది. వారి వివరాలు, ఈమెయల్ చిరునామా, ఫోన్ నంబర్లు కూడా అవసరమవుతాయి. ఈ నియమం బ్యాంకులలో త్వరిత, పారదర్శక క్లెయిమ్ పరిష్కారం లక్ష్యాన్ని మరింత ముందుకు తీసుకెళుతుంది. ఈ నియమాలను 2025 కి ముందు అమలు చేయాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశించింది. బ్యాంకు ఖాతాదారులు వారి కుటుంబ సభ్యులతో పాటు స్నేహితులు, వారికి సంబంధించిన విశ్వసనీయ వ్యక్తులను నామినీలుగా ఎంచుకోవచ్చు. ఇది ఖాతాలో తలెత్తే ఏవైనా అనధికార క్లెయిమ్‌లు, వివాదాలను త్వరగా పరిష్కరించేందుకు వీలు ఉంటుంది. బహుళ బ్యాంకు ఖాతాలు కలిగి ఉన్నా.. లేదంటే వారి నిధులను రక్షించుకోవాలనుకునే ఖాతాదారులకు ఈ చర్య ప్రత్యేకంగా సహాయపడుతుంది. నవంబర్ 1 నుంచి అమల్లోకి వచ్చే ఈ నియమాలు బ్యాంకింగ్ రంగంలో ఎక్కువ పారదర్శకత, జవాబుదారీతనం, భద్రతను నిర్ధారించడమే లక్ష్యం. నలుగురు నామినీలను జోడించే సామర్థ్యం వారి ఆర్థిక ప్రణాళికను బలోపేతం చేస్తుంది. ?విష్యత్తులో వివాదాల సమస్యను తగ్గిస్తుంది.

# ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలి

**బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి వీ శ్రీనివాస్ గౌడ్ డిమాండ్**



**హైదరాబాద్ నవంబర్ 1:** పెన్ పవర్:రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి వీ శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో పార్టీ నాయకులు స్వామిగౌడ్, దేవిశ్రీప్రసాద్‌తో కలిసి ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఉద్యోగుల పాత్ర ఎంతో ఉందన్నారు. రాష్ట్రం వచ్చిన తర్వాత ఉద్యోగులకు దేశంలో ఎక్కడా లేని విధంగా కేసీఆర్ మంచి ఫిట్‌మెంట్లు ఇచ్చారని చెప్పారు.రెండు పీఆర్సీలు ఇచ్చారని గుర్తుచేశారు. కేసీఆర్ కంటే ఎక్కువ ఇస్తామంటే ఉద్యోగులు కాంగ్రెస్‌కు ఓట్లేశారని, రిటైర్డ్ ఉద్యోగులు తమ బెనిఫిట్స్ రాక నానాయాతన పడుతున్నారని అన్నారు. పదివేల మంది డబ్బులు రాక ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ఇప్పటికే 250 మంది గుండె పగిలి చనిపోయారన్నారు. వారి మరణాలకు ప్రభుత్వానిదే బాధ్యత అని వ్యాఖ్యానించారు. ఓల్డ్ పెన్షన్ స్కీమ్ తెస్తామని తేలేదని విమర్శించారు.ఉద్యోగులు దాచుకున్న డబ్బును ప్రభుత్వం వాడుకుంటోందని ఆరోపించారు. ఉద్యోగులకు 44 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగులకు కూడా పీఆర్సీ ఇచ్చిన ఘనత కేసీఆర్‌దేనని శ్రీనివాస్ గౌడ్ చెప్పారు. ఇక శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్ మాట్లాడుతూ.. రిటైర్డ్ ఉద్యోగులు అనారోగ్యం పాలైనా చికిత్స చేసుకోలేని పరిస్థితి ఉందని అన్నారు. మెడికల్ రీయింబర్స్‌మెంట్ డబ్బులు రావడం లేదని చెప్పారు.కేసీఆర్ దయామయుడిలా ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులకు ఎవరూ చేయలేని పనులు చేశారని అన్నారు. ఉద్యోగుల డిమాండ్లు నెరవేరాలంటే జూబ్లీ హిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్‌ను ఓడించాలని చెప్పారు. కార్పొరేషన్ మాజీ చైర్మన్ జీ దేవీప్రసాద్ మాట్లాడుతూ.. మేనిఫెస్టోలో ఉద్యోగులకు ఇచ్చిన హామీల అమలును కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని విమర్శించారు. నెలలో మొదటి తారీఖున జీతాలిస్తున్నామన్న పేరుతో ఉద్యోగుల డిమాండ్లు వేటినీ కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు.కాంట్రాక్టు ఉద్యోగులకు మొదటి తారీఖున జీతాలు రావడం లేదని చెప్పారు. కేసీఆర్ హయాంలో మాత్రం ఉద్యోగులకు మొదటి తారీఖున జీతాలు రావడం లేదని దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు. బీసీ హాస్టల్ ప్రైవేటు బిల్డింగులకు అద్దె చెల్లించడం లేదని ఆరోపించారు. పెన్షనర్స్ చాలా ఇబ్బందుల్లో ఉన్నారని చెప్పారు. గతంలో డీఏలు ఎగ్గొట్టిన వారికి ఉద్యోగులు గుణపాఠం చెప్పారు. రేవంత్ రెడ్డికి కూడా జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు తొడపాశం పెడితే ఉద్యోగుల సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ఉద్యోగులు, పెన్షనర్‌లు జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ వైపే ఉన్నారని చెప్పారు. ఉపఎన్నిక ఉందని నిన్న భట్టి విక్రమార్క రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల చెల్లింపునకు కొన్ని నిధులు విడుదల చేశారని విమర్శించారు. గతంలో రూ.700 కోట్లు ప్రతి నెలా కేటాయిస్తామని చెప్పి మాట తప్పారని గుర్తుచేశారు. చివరకు రవీంద్ర భారతి కార్యక్రమంలో సీఎం చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాలు పొందిన వారికి కూడా మూడు నెలలుగా జీతాలు ఇవ్వలేదని చెప్పారు.మాటలు తప్ప చేతలు చేతగాని ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. ఈ ప్రెస్ మీట్‌లో ఉద్యోగసంఘాల నాయకులు భుజంగ రావు, సుమిత్రానంద్, హమీద్, వేణుగోపాల స్వామి పాల్గొన్నారు. ప్రెస్ మీట్ తర్వాత ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలపై బీఆర్ఎస్ రూపొందించిన కరపత్రాన్ని నేతలు విడుదల చేశారు.

# రాజ్యాంగ సవరణ తోనే బీసీ రిజర్వేషన్ల సమస్య కు పరిష్కారం

**హైదరాబాద్ నవంబర్ 1: పెన్ పవర్:**బీసీలకు రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం కల్పించాలంటే లోక్ సభ, రాజ్యసభ ల్లో బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో పటిష్టంగా పాస్ చేసి రాష్ట్రపతి గారితో ఆమోదింపజేయాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ డిమాండ్ చేసారు.శనివారం హిమాయత్ నగర్ బీసీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ద్వారా చేసిన చట్టాన్ని కోర్టులు ఏమిచెయ్యలేవని, అగ్రకుల పేదలకు ఇచ్చిన ఈడబ్లుఎస్ రిజర్వేషన్లు 9వ షెడ్యూల్లో ఏమి పెట్టలేదు అని స్పష్టం చేశారు,రాజ్యాంగ సవరణ మాత్రమే బీసీ రిజర్వేషన్లకు శ్రీరామ రక్ష అని పేర్కొన్నారు.ఒకవేళ రాజ్యాంగం లోని 9 షెడ్యూల్డ్ లో పెట్టిన కోర్ట్ లు సమీక్ష చేస్తాం అని అనేక సందర్భాలలో వెల్లడించాయన్నారు.అంటే బీసీల రిజర్వేషన్లకు 9 వ షెడ్యూల్ కూడా రక్షణ ఇవ్వలేదు అనే విషయాన్ని తెలియజేస్తున్నది, కావున బీసీలకు రాజ్యాంగ సవరనే శరణ్యం అనే విషయం స్పష్టం అవుతుందన్నారు. పార్లమెంట్ లో బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అన్ని పార్టీలు స్వచ్ఛందంగా మద్దతు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు, బీసీలకు మద్దతు ఇవ్వని పార్టీలను వచ్చే సార్వత్రిక ఎన్నికలలో బీసీలు తగిన బుద్ధి చెపుతారు అని హెచ్చరించారు.రాహుల్ గాంధీ గారు బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని దేశవ్యాప్తంగా అనేక సభల్లో మాట్లాడం హర్షణీయం అని పేర్కొన్నారు.బీసీల రిజర్వేషన్ల బిల్లు ను పార్లమెంట్ లో బీజేపీ పెట్టడానికి సుముఖంగా లేదు, కావున బీజేపీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పై బీసీలకు నమ్మకం లేదన్నారు. కాబట్టి కాంగ్రేస్ పార్టీ చొరవ తీసుకొని ప్రయివేటు బిల్లును పార్లమెంటులో చర్చకు పెట్టాలని డిమాండ్ చేశారు.రాహుల్ గాంధీ పార్లమెంట్ లో ప్రతి పక్ష నేతగా బీసీల రిజర్వేషన్ల సాధన కోసం ప్రైవేటు బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు.బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టడానికి రాహుల్ గాంధీ దగ్గరికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర నుంచి అఖిలపక్షంను ఢిల్లీకి తీసుకు వెళ్ళాలని మేకపోతుల నరేందర్ గౌడ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎర్ర శ్రీహరి గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, దుగ్గని శ్యామల ముదిరాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గిరగాని భిక్షపతి గౌడ్ రాష్ట్ర కార్యదర్శి, కాడబోయిన మల్లేష్ యాదవ్, బీసీమహిళ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పులియగారి సరితా అంబాదాస్ ముదిరాజ్, తెలంగాణ బీసీ మహిళ సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండపల్లి రజిత పటేల్, గౌని రాజేష్ కుమార్, తుమ్మేటి శ్రీనివాస్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మొదలగువారు పాల్గొన్నారు.




# క్లెయిమ్ చేయని ఆస్తులపై అవగాహన కల్పించాలి




**కరీంనగర్: పెన్ పవర్:**దీర్ఘకాలంగా క్లెయిమ్ చేయని ఆస్తులు బ్యాంకు డిపాజిట్లు, బీమా, పీఎఫ్, మ్యూచువల్ ఫండ్స్, షేర్లు, ను క్లెయిమ్ చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ పమేలా సత్పతి. బ్యాంకు, భీమా, ఆర్థిక సంస్థల ప్రతినిధులకు సూచించారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో బ్యాంకు, బీమా, నియంత్రణ సంస్థల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు.

బ్యాంకు ఖాతా ప్రారంభించేటప్పుడు అన్ని వివరాలు పూర్తిగా నింపి. నామినీ వివరాలు తప్పనిసరిగా రాయాలన్నారు. పలువురు ఉద్యోగ, ఉపాధి రీత్య వివిధ ప్రాంతాల్లో నివసించినప్పుడు వివిధ ఆర్థిక సంస్థల్లో చేసిన ఇన్వెస్ట్మెంట్లు..క్లైమ్ చేయకుండా వదిలేశారన్నారు. దీంతో వారి అడ్రస్ , కుటుంబసభ్యుల వివరాలు తెలియక ఖాతాల్లోనే సొమ్ము ఉండిపోయిందన్నారు. ఆధార్, ఫోన్ వచ్చిన తర్వాత పరిస్థితిలో మార్పు వచ్చిందన్నారు. దేశవ్యాప్తంగా క్లైమ్ చేయని ఆస్తులు రెండు లక్షల కోట్లు ఉందని.. వీటిని అర్హులైన పౌరులకు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం udgam పోర్టల్ ను ప్రవేశపెట్టిందన్నారు.

గుజరాత్ లో అక్టోబర్ 1న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్..మీ డబ్బు మీ హక్కు అనే నినాదంతో దీనిని ప్రారంభించారన్నారు. సంబంధిత బ్యాంకులు, సంస్థల వద్దకు వెళ్లి మీ వద్ద ఉన్న సరైన పత్రాలు సమర్పించి నగదు పొందాలని సూచించారు. డిసెంబర్ 31 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని.. గ్రామాల వారీగా స్టాళ్లు ఏర్పాటు చేసి ప్రజలకు ఈ కార్యక్రమం గురించి వివరించాలని పేర్కొన్నారు.

పదేళ్లు ఖాతాను వినియోగించకుండా ఉంటే deaf fund లోకి వెళ్తుందన్నారు.

ఎవరైనా వివరాలు సమర్పిస్తే

Deaf నుంచి యాక్టివేట్ చేసి జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని ప్రతినిధులను ఆదేశించారు. నగర పాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ. క్లీన్ చేయని డిపాజిట్లు, బీమా, పీఎఫ్ వంటి వాటపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. కేవైసీ, ఫోన్ నెంబర్, అడ్రస్, అప్డేట్ చేసుకోవాలని సూచించారు. ముందు చూపుతో ఆలోచిస్తే ఇలాంటి సమస్యలు రాకుండా ఉంటాయన్నారు.

డీజీఎం సోలంకి మాట్లాడుతూ.

కలెక్టర్ చొరవతో రెండు నెలల్లో కొన్ని ఖాతాలను పరిష్కరించినట్లు పేర్కొన్నారు.

ఎస్ఎల్ బీసీ చైర్మన్ శ్రీహరి మాట్లాడుతూ. క్లైమ్ చేయని ఆస్తుల ను అర్హులకు అప్పగించాలనే ఉద్దేశంతో 90 రోజుల క్యాంపెయిన్ ను జిల్లాల వారీగా ప్రారంభించినట్లు వివరించారు. మీ వద్ద ఉన్న వివరాలతో బ్రాంచ్ కి వెళ్లి తెలుసుకోవాలని సూచించారు.